జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ‖ సంపుటి:1 ‖ సంచిక: 41 ‖ శుక్రవారం ‖ 10-7-2026 ‖ పేజీలు: 8 ‖ వెల 3/-

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - తె. 5:52 సూర్యాస్తమయం - సా. 6:50 తిథి దశమి ఉ. 8:14 వరకు తరువాత ద్వాదశి సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం భరణి మ. 1:10 వరకు తరువాత కృతిక యోగం ధృతి ఉ. 7:11 వరకు కరణం విష్టి ఉ. 8:14 వరకు బవ సా. 6:48 వరకు వర్జ్యం రా. 12:09 నుండి రా. 1:36 వరకు దుర్ముహూర్తం ఉ. 8:28 నుండి ఉ. 9:19 వరకు మ. 12:47 నుండి మ. 1:39 వరకు రాహుకాలం ఉ. 10:44 నుండి మ. 12:21 వరకు యమగండం మ. 3:36 నుండి సా. 5:13 వరకు గుళికాకాలం ఉ. 7:29 నుండి ఉ. 9:06 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:16 నుండి తె. 5:04 వరకు అమృత ఘడియలు ఉ. 8:46 నుండి ఉ. 10:15 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:55 నుండి మ. 12:47 వరకు గమనిక: “ం” అనగా మరుసటి రోజున







## 2030 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్..

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ

### సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, 2030 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందుకోసం పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు_న్నామని తెలిపారు. గురువారం సీతారాంపూర్‌లో ఏర్పాటు చేసిన సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం యూనిట్‌ను పరిశీలించి ఉత్పత్తి ప్రక్రియ, సాంకేతిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, మనోహర్ రెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపూర్, జూలై 9 : ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాజకీయ విమర్శలు, ఆరోపణలు వచ్చినా ప్రభుత్వం అభివృద్ధి అజెండాతోనే ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. దేశంలో ఢిల్లీ కాలుష్యం, బెంగుళూరు, చెన్నై నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో హైదరాబాద్‌ను కాలుష్యరహిత, ప్రణాళికాబద్ధ నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 2,100 చ.కి.మీ ప్రాంతాన్ని పూర్తిగా క్యూర్ (క్లీన్ అర్బన్ రీజియన్ ఏకోసిస్టం ) ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్రాన్ని క్యూర్ , ప్యూర్ , రారే ప్రాంతాలుగా విభజించి సమతుల్య అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. (మిగతా 2వ పేజీలో)

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉక్కు, సిమెంట్ పరిశ్రమల భాగస్వామ్యం కోరిన తెలంగాణ ప్రభుత్వం

**గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ఉక్కు, సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములుగా ముందుకు రావాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఉక్కు, సిమెంట్ సరసమైన ధరలకు, నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని పరిశ్రమల ప్రతినిధులకు సూచించింది.

హైదరాబాద్, జూలై 9 : ఈ మేరకు రెవె న్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం సచివాలయంలో ఉక్కు, సిమెంట్ పరిశ్రమల ప్రముఖులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నిర్మాణ సామగ్రి సరఫరా వ్యవస్థను (మిగతా 2వ పేజీలో)




## రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉత్తమ్ ఆదేశం

హైదరాబాద్, జూలై 9 : ప్రస్తుత వర్షాకాలంపై ఎల్‌నీనో ప్రభావం పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎల్ నీనో వల్ల రాష్ట్రంలో వర్షపాతం తగ్గినా, రైతులు నష్టపోకుండా ముం దస్తు చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో సమగ్ర అత్యవసర కార్యాచరణ (కంటింజెన్సీ) ప్రణాళికలను (మిగతా 2వ పేజీలో)




# క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దే సమగ్ర విధానంతో ముందుకు సాగుతున్నామని, రాబోయే రోజుల్లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యం కలిగిన రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

హైదరాబాద్, జూలై 9 : క్రీడల్లో ప్రతిభ కనబరిచిన యువతకు ఉద్యోగాలు, నగదు ప్రోత్సాహకాలు అందిస్తూ వారి భవిష్యత్తుకు ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన “గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్” మరియు “యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (ఖాజాగూడ)” ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష, మంత్రి వాకిటి శ్రీహరి, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, SATG చైర్మన్ శివసేనా రెడ్డి, (మిగతా 2వ పేజీలో)



## మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను సమీక్షించిన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

హైదరాబాద్, జూలై 9 : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు తొలి దశ పనుల పురో గతిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించా రు. ప్రాజెక్టులో భాగంగా ఉస్మాన్‌సాగర్, నార్సింగి ఎస్‌టీపీ (మురుగునీటి శుద్ధి కేం ద్రం), గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రాంతాల ను సందర్శించి జరుగుతున్న పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌డీసీఎల్ (MRDCL) మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, (మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా మద్దతు కోల్పోయింది

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, రాష్ట్రంలో ఆ పార్టీ రాజకీయ భవిష్యత్ ముగింపు దశకు చేరుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కె.టి. రామారావు) ఆరోపించారు.

హైదరాబాద్, జూలై 9 : గురువారం హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తైన నేపథ్యంలో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి చేయించినట్లు చెబుతున్న సర్వేలోనే ప్రభుత్వ పనితీరు, నాయకత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైనట్లు వెల్లడైందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు సుమారు 78 అసెంబ్లీ స్థానాలు లభించి తిరిగి అధికారంలోకి వస్తుందని ఆ (మిగతా 2వ పేజీలో)

# నేటి రాశి ఫలాలు

మేషం: అనుకోని ప్రయాణాలు చేయాల్సి రావచ్చు. వ్యాపారంలో భాగస్వాములతో చిన్నపాటి విభేదాలు వచ్చే సూచనలు ఉన్నాయి, కాబట్టి సర్దుకుపోవడం మంచిది. ఖర్చులు పెరిగినప్పటికీ సమయానికి చేతికి డబ్బు అందుతుంది.

వృషభం: ముఖ్యమైన వ్యవహారాలు సానుకూలంగా సాగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలు వేగం పుంజుకుంటాయి. పాత మిత్రుల లేదా సహోద్యోగుల నుండి ఆశించిన సహాయం లభిస్తుంది. సాయంత్రం విందు వినోదాల్లో పాల్గొంటారు.

మిధునం: మానసిక ప్రశాంతత లభిస్తుంది. నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. కుటుంబంలో మీ అభిప్రాయాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. గత కొన్ని రోజులుగా వేధిస్తున్న ఆరోగ్య సమస్యలు కుదుటపడతాయి.

కర్కాటకం: ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి. శ్రమ ఎక్కువైనా అధికారుల నుండి మంచి గుర్తింపు లభిస్తుంది. కోర్టు లేదా భూగృహ వ్యవహారాలు మీకు సానుకూలంగా మారే అవకాశం ఉంది.

సింహం: ప్రయాణాల విషయంలో అప్రమత్తత అవసరం. అనుకున్న పనులు అనుకున్నట్టు సాగక కాస్త నిరాశ కలిగినా, ఓపిక పట్టడం మంచిది. పిల్లల ప్రవర్తన మరియు చదువు మీకు సంతోషాన్ని కలిగిస్తాయి.

కన్య: సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. చాలా రోజులుగా ఉన్న ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి ఊరట లభిస్తుంది. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. బంధువుల రాకతో ఇల్లు సందడిగా మారుతుంది.

తుల: వృత్తి, వ్యాపారాలలో లాభాలు బాగుంటాయి. నూతన పరిచయాలు ఏర్పడతాయి, అవి భవిష్యత్తుకు ఉపయోగపడతాయి. మీ మాట తీరుతో అందరినీ ఆకట్టుకుంటారు. మానసికంగా చాలా ఉల్లాసంగా గడుపుతారు.

వృశ్చికం: శారీరక శ్రమ పెరగడం వల్ల కాస్త అలసటగా అనిపిస్తుంది. అయినప్పటికీ పట్టుదలతో శత్రువులపై విజయం సాధిస్తారు. పెద్దల ఆశీస్సులు, సలహాలు లభిస్తాయి. ఆస్తి వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి.

ధనస్సు: నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో విజయం లభిస్తుంది. దూర ప్రాంతాల నుండి ఒక మంచి వార్త వింటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వ్యాపార విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు అమలు చేయడానికి మంచి రోజు.

మకరం: ఖర్చుల విషయంలో చాలా నియంత్రణ అవసరం. అనవసర వస్తువులపై డబ్బు వృథా కావచ్చు. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోకుండా ఉండటం శ్రేయస్కరం. కొన్ని ఇబ్బందులు ఎదురైనా ధైర్యంతో అధిగమిస్తారు.

కుంభం: కుటుంబ సభ్యుల మధ్య ఉన్న పాత మనస్పర్థలు తొలగిపోతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు ఆభరణాలు కొనుగోలు చేసే అవకాశం ఉంది. ప్రయాణాలు కలసివస్తాయి.

మీనం: చేపట్టిన పనులను అనుకున్న సమయానికి విజయవంతంగా పూర్తి చేస్తారు. సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యం పట్ల కొద్దిగా శ్రద్ధ వహించండి. శుభవార్త వినే సూచనలు ఉన్నవి.



# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే అత్యాధునిక మౌలిక వసతులు అవసరమని, అందుకే రోడ్లు, పారిశ్రామిక పార్కులు, విద్యుత్, నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు. పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని కొనియాడిన ముఖ్యమంత్రి, చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్న రహదారి రాష్ట్ర అభివృద్ధికి కీలకమని తెలిపారు. రాజకీయ విభేదాల కంటే రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరిన సీఎం, "ఎన్నికల సమయంలో రాజకీయాలు చేసుకుందాం. ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేయాలి. మమ్మల్ని కొంతకాలం పని చేయనివ్వండి. ప్రజల సహకారంతో తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం" అని అన్నారు. త్వరలోనే ఇక్కడ నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి మళ్లీ వస్తానని, అప్పుడూ ప్రజలను కలుస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.



# ఎల్‌నినోపై తెలంగాణ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేయాలని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

గురువారం సచివాలయంలో ఎల్‌నీనో పరిస్థితులపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎల్‌నీనో ప్రభావం ఉంటే తెలంగాణ కూడా దాని నుంచి మినహాయింపు కాదన్నారు. అయితే రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని స్పష్టం చేశారు.

వర్షపాతం అంచనాలు, భూగర్భ జలాల లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, సాగునీటి అవకాశాలు, స్థానిక పంటల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని జిల్లా వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. వర్షాభావం లేదా దీర్ఘకాలిక పొడి పరిస్థితులు ఎదురైనా వెంటనే అమలు చేసే విధంగా ప్రతి జిల్లాకు స్పష్టమైన కార్యాచరణ ఉండాలని చెప్పారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి, జిల్లా స్థాయిలో ముందస్తు చర్యలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసే అంచనాలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పరిశీలించి వాటిని రైతులకు వెంటనే చేరవేయాలని సూచించారు.

నీటి లభ్యత తక్కువగా ఉండే ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటలపై మాత్రమే ఆధారపడకుండా, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామసభలు, రైతు వేదికలు, క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాల ద్వారా వాతావరణానుకూల వ్యవసాయ పద్ధతులు, సరైన పంటల ఎంపికపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

జలాశయాల్లో నీటి నిల్వలు, సాగునీటి లభ్యతపై పారదర్శక సమాచారాన్ని రైతులకు అందించాలని, విత్తనాల విత్తే కీలక దశకు ముందే వ్యవసాయ శాస్త్రవేత్తల సాంకేతిక సూచనలు ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## భాగస్వామ్యం కోరిన తెలంగాణ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతం చేయడం, మార్కెట్ ధరలను స్థిరీకరించడం, ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా ప్రత్యేక సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయడంపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం, సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహత్తర కార్యక్రమమని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తొలి విడతలో హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. వీటిలో 85 శాతం ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2,000 ఇళ్ల చొప్పున మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా క్యూర్ (జఖ=జు) పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 1,000 నుంచి 1,500 ఇళ్లు కేటాయించే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందని, రాబోయే విడతల్లో మరిన్ని ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రం అమలు చేయని విధంగా ప్రతి ఇంటికి రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా మద్దతు కోల్పోయింది

(మొదటి పేజీ తరువాయి)

సర్వేలో తేలిందని ఆయన తెలిపారు. ఇదే తరహా ఫలితాలు రెండు మీడియా సంస్థలు నిర్వహించిన అభిప్రాయ సేకరణల్లోనూ, కేంద్ర, రాష్ట్ర నిఘా సంస్థల అంచనాల్లోనూ వచ్చినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజల్లో బలమైన ఆకాంక్ష వ్యక్తమవుతోందని ఆయన అన్నారు.



ఇటీవల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు కూడా ఈ సర్వేలలో వ్యక్తమైన ప్రతికూల స్పందనకు ప్రతిస్పందనగానే వచ్చాయని కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు బంధు వంటి అంశాలపై ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రత్యామ్నా యంగా బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని, ఇతర ప్రతిపక్ష పార్టీలపై ఆసక్తి చూపడం లేదని ఆయన అన్నారు. ఎంత ప్రయత్నించినా కాంగ్రెస్ తిరిగి ప్రజల విశ్వాసాన్ని పొందడం కష్టమేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో జరిగిన ఈ సమావేశానికి హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. సమావేశంలో పార్టీ సంస్థాగత కార్యకలాపాలతో పాటు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రచార కార్యక్రమంపై కేటీఆర్ సమీక్ష నిర్వహించి నేతలకు దిశానిర్దేశం చేశారు.

## మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను సమీక్షించిన సంజయ్ జాజు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (ఎవీఔాదీ) మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రధాన కార్యదర్శి సమగ్రంగా చర్చించారు. వరద నియంత్రణ చర్యలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థల సమన్వయం, భూసేకరణ మరియు భూ అభివృద్ధి పనుల పురోగతి, రివర్‌ఫ్రంట్ కారిడార్ మౌలిక సదుపాయాల ప్రణాళిక వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు దీర్ఘకాలికంగా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, నగరాభివృద్ధికి దోహదపడేలా అమలు కావాలని సంజయ్ జాజు సూచించారు.

# క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలు, ప్రముఖ క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఘ్రాజూఖ లోగో, అధికారిక వెబ్‌సైట్‌ను ఆవిష్కరించడంతో పాటు ఫిజికల్ లిటరసీ మిషన్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ ఫెలోషిప్, అకడమిక్ కోర్సులను ప్రారంభించారు. అలాగే పారా అథ్లెట్ల కోసం నేషనల్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రామ్ పోస్టర్‌ను విడుదల చేసి, ఆదిత్య మెహతా ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం (వీశీఖ), భారత ప్రభుత్వ వీ దీష్టుథీఖ్‌తో మరో అవగాహన ఒప్పందాన్ని ప్రభుత్వం కుదుర్చుకుంది. అదే వేదికపై తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్న జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026, నేషనల్ ఇంటర్-డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ (చీ×ణజీూవీ), హాకీ ఇండియా లీగ్, వరల్డ్ పికిల్‌బాల్ లీగ్, ఆర్చరీ ప్రీమియర్ లీగ్, టెన్నిస్ ప్రీమియర్ లీగ్ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లకు తెలంగాణ వేదిక కానుందని వెల్లడించింది. అలాగే "తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. సభలో ప్రసంగించిన సీఎం మాట్లాడుతూ, "యువతే దేశ సంపద" అని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే ఒలింపిక్స్‌లో భారత్ ఇంకా వెనుకబడటానికి ప్రభుత్వాలకు స్పష్టమైన క్రీడా విధానం లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. అప్పుడప్పుడు పీటీ ఉష వంటి క్రీడాకారులు దేశానికి కీర్తి తీసుకొచ్చినా, క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడంలో నిరంతర కృషి జరగలేదన్నారు. క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించేందుకే తెలంగాణ ప్రభుత్వం సమగ్ర స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, ప్రతిభను చిన్న వయస్సు నుంచే గుర్తించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమని చెప్పారు. పీటీ ఉష జీవితాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, క్రీడల్లో సాధించిన విజయాల ద్వారానే ఆమె దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడంతో పాటు రాజ్యసభ సభ్యురాలిగా ఎదిగారని అన్నారు. ఏ రంగంలోనైనా లక్ష్యాన్ని చేరుకోవాలంటే వంద శాతం అంకితభావంతో కష్టపడాలని యువతకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 2028 నాటికి తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభిస్తామని ప్రకటించిన సీఎం, క్రీడల్లో రాణించిన ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వ ఉద్యోగాలు, నగదు ప్రోత్సాహకాలు అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. క్రీడలను ఉపాధి, గౌరవం, దేశసేవకు మార్గంగా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

శ్వేత

సంపాదకీయం

గురువారం 9-7-2026

# గందరగోళంలో వ్యవసాయం

ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఆందోళన మరింత ఎక్కువయ్యింది. తాగు,సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడబోతున్నాయి. ఈయేడు సాగు సాగడమెలా అన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. జులై మధ్యలోకి వచ్చినగా గట్టి వర్షాలు లేవు. దీంతో వరిసాగు సాగదని రైతులే చెబుతున్నారు. నారు ఎండిపోతోంది. మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు గోదావరిలో కొత్తో గొప్పో నీళ్లు వస్తున్నాయి తప్ప, కృష్ణా పివాహక పూర్తిగా ఎండిపోయినట్లే. ఇప్పటికే వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లతో సతమతమవుతోంది. దేశానికి అన్నం పెట్టే రైతు అనేక సమస్యలమధ్య జీవన పోరాటం సాగిస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, పెరు గుతున్న పెట్టుబడులు, నకిలీ విత్తనాల మోసం, ఎరువుల కొరత, పంటలకు మద్దతు దక్కకపోవడం వంటి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తున్నాయి. రైతుకు ప్రకృతి శాపంగా మారుతోంది. ఒకవైపు కరవు, మరోవైపు ఆకాల వర్షాలు, వరదలు, వడగండ్ల వానల కారణంగా పంటలు నాశనమవుతున్నాయని అనుకుంటే ఇప్పుడు ఎల్‌నినో వాతావరణ మార్పుల ప్రభావంతో పంటల సాగు అనిశ్చితంగా మారింది. రైతు ఎంత కష్టపడి పంట పండించినా ప్రకృతి వైపరీత్యాలు అతని ఆశలను ఆవిరి చేస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభ మైన వ్యవసాయరంగం ప్రస్తుతం అనేక సవాళ్లతో కొట్టు మిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాల నుండి మొదలై మార్కెట్ మాయాజాలం వరకు ప్రతి ఒక్కటి రైతును అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టే కాలం నుండి పంట చేతికి వచ్చే వరకు అంతా ప్రకృతి చేతుల్లోనే ఉంటుంది. వాతా వరణ మార్పుల వల్ల ఒక ఏడాది తీవ్రమైన కరువు ఏర్పడితే, మరో ఏడాది అకాల వర్షాలు, తు ఫానులు, వరదలు పంటలను ముంచెత్తుతున్నాయి. చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడం తో రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఎల్‌కనినో తట్టుకునేలా రైతులకు అత్యవసర సాయానికి ప్రభుత్వాలు రంగంలోకి దిగాలి.

ఇకపోతే వ్యవసాయంలో పెట్టు బడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. దీంతో అప్పులు చేయడం తప్ప రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. పంటించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. ధాన్యం కొంటారన్న గ్యారెంటీ లేదు. దీనికితోడు నకిలీ విత్తనాల సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి విక్రయించే నకిలీ విత్త నాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు దెబ్బతిన డంతో రైతు కుదేలవుతున్నాడు. మరోవైపు ఎరువుల కొరత రైతులకు తలనొప్పిగా మారింది. సీజన్ సమయంలో ఎరు వుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరి స్థితి ఏర్పడుతోంది. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. నేడు వ్యవసా యం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. కూలీల ఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు, డీజిల్ ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్టుబడి రెట్టింపవుతున్నా దానికి తగ్గట్టుగా పంటకు మద్దతుధర లభించడం లేదు. మార్కెట్ల లో దళారుల వ్యవస్థ, సిండికేట్లుగా మారిన వ్యాపారులు రైతు శ్రమను దోచుకుంటున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుది. పెట్టుబడులు పెరిగి, పంట చేతికిరాక, వచ్చిన పంటకు సరైన ధర దక్కకపోయేసరికి రైతు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతాడు. బ్యాంకుల నుండి రుణాలు దొరకని చిన్న, సన్న కారు రైతులు గ్రామీణ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. వారు విధించే చక్రవడ్డీలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక సమాజంలో గౌరవం కోల్పోతామనే భయంతో ఎంతో మంది

రైతులు పురుగుల మందుతాగి తనువు చాలిస్తున్నారు. ఇంకొందరు ఉరివేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రుణాల విధానం సక్రమంగా లేకపోవడంతో బ్యాంకులతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకుంటున్నారు. వంట నష్టాలు, ఆదాయం లేక పోవడం వల్ల అప్పులు తీర్చలేక మానసిక ఒత్తిడికి గురవు తున్నారు. మనోవేదనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలను రోడ్డు పాల్జేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించా లంటే ప్రభుత్వాలు రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. న కిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకో వాలి. ఎరువుల సరఫరాను సకాలంలో అందుబాటులో ఉంచాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన వ్యవ సాయరంగం బలోపేతం కావాలంటే రైతు బాగుండాలి. రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి మూలాధారం అనే విషయాన్ని పాలకులు గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎల్‌నినో నుంచి గట్టెక్కేందుకు తగన వ్యవసాయ ప్రణాళికలు అమలు చేయాలి.



### మల్లన్న సాక్షిగా దేవాదాయ శాఖ

# అధికారుల నిర్లక్ష్యం

**సాక్షాత్తూ ఈవో ఆదేశాలనే పట్టించుకోని ఆలయ సిబ్బంది**

**అధికారుల వైఖరితో దేవుడికి దూరమవుతున్న దాతలు**

**10 లక్షల రీఫండ్ లో అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం**

"దేవతలారా... దాతలపై దయ చూపండి... అని వేడుకోవాల్సిన దుస్థితి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొలువైన శ్రీశైల మహాక్షేత్రంలో దాపురించింది. పాలకుల ముఖచిత్రం మారుతున్నా, పాలనా యంత్రాంగం బుద్ధి మాత్రం గడ్డి తింటోందనడానికి ఇదే సజీవ సాక్ష్యం. ఆలయ అభివృద్ధికి నిధులు కావాలంటూనే, మరోపక్క దాతలు ఇచ్చిన సొమ్మును తిరిగి ఇచ్చే విషయంలో అధికారుల ఇష్టారాజ్యం దేవాదాయ శాఖ డొల్లతనాన్ని బట్టబయలు చేస్తోంది. దాతల సొమ్మును సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకుని, ఇప్పుడు తిరిగి చెల్లించడానికి ముప్పుతిప్పలు పెడుతున్న వైనం శ్రీశైలం పరిపాలనా వైఫల్యాన్ని కళ్లకు కడుతోంది."

అమరావతి, జూలై 09: శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొలువైన శ్రీశైల మహాక్షేత్రంలో పాలకుల తీరు మారుతున్నా, అధికారుల నిర్లక్ష్యపు రాతలు మాత్రం మారడం లేదు. భక్తుల సౌకర్యార్థం కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చే దాతల పట్ల దేవస్థానం సిబ్బంది ప్రదర్శిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఒక పక్క అభివృద్ధికి నిధులు కావాలంటూనే, మరోపక్క దాతలు ఇచ్చిన సొమ్మును తిరిగి ఇచ్చే విషయంలో అధికారుల ఇష్టారాజ్యం, దేవాదాయ శాఖ డొల్లతనాన్ని బట్టబయలు చేస్తోంది.

విజయవాడకు చెందిన 'శ్రీ అరసవిల్లి అరవింద చారిటబుల్ ట్రస్ట్' వారు శ్రీశైలంలో "ూా" గ్రేడ్ డొనేషన్ స్కీం కింద కాటేజీ నిర్మాణం చేపట్టేందుకు ముందుకొచ్చారు. ఇందు కోసం 2022లో విన్నపాన్ని తెలియజేశారు. 2023 ఏప్రిల్ 12న ధర్మకర్తల మండలి తీర్మానం కూడా చేసింది. 2024 సెప్టెంబర్ 24న రూ. 10 లక్షల మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్‌గా చెక్ (నెం. 000379) ద్వారా దేవస్థానానికి చెల్లించారు. కమీషనర్ ఆమోదం కోసం అక్టోబర్ 2024లో (27.10.2024), తిరిగి ఫిబ్రవరి 2025లో (13.02.2025) నివేదికలు పంపినా.. పైస్థాయిలో ఫైళ్లు దుమ్ముపట్టాయే తప్ప ఎలాంటి పురోగతి లేదు. కమీషనర్ కార్యాలయం నుండి కనీస స్పందన లేకపోవడంతో విసిగిపోయిన సదరు ట్రస్ట్.. తమ కాటేజీ నిర్మాణ ప్రతిపాదనను విరమించుకుని, తమ డబ్బును తిరిగి ఇవ్వాల్సిందిగా 2026 మే 25న అభ్యర్థించింది. కానీ అధికారులు పట్టించుకోలేదు. ఏవో సాకులు చెబుతూ కాలం వెళ్లబుచ్చారు. ఎన్నిసార్లు అడిగినా దేవస్థానం సిబ్బంది పట్టించుకోలేదు. దీంతో విసిగిపోయిన ట్రస్ట్ వారు ఈవోను ఆశ్రయించారు. దీంతో జూన్ 6, 2026న సాక్షాత్తు ఈవో శ్రీనివాసరావు.. అకౌంట్స్ వారికి, ఐజదీ గుమస్తాకు లేఖ రాశారు. ఆ లేఖలో ట్రస్ట్ వారు అందించిన రూ. 10 లక్షల సొత్తును తిరిగి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఆ ఉత్తర్వుల కాపీలను అకౌంట్స్ విభాగానికి, ట్రస్ట్‌కు కూడా పంపించారు. అయితే, ఈవో ఆదేశాలు ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా కింది స్థాయి సిబ్బంది మాత్రం బేఖాతరు చేస్తున్నారు.

ఈ ఆదేశాలు వెలువడి కూడా నెల రోజులు దాటిపోయింది. కానీ ఇప్పటివరకు పట్టించుకున్న నాథుడే లేదు. పైగా "ఫైల్ ఆడిట్ లో ఉంది.. టైమ్ పడుతుంది" అంటూ అత్యంత నిర్లక్ష్యంగా, అహంకారపూరితంగా సమాధానాలు చెబుతున్నారు. దాతలు కాటేజీ నిర్మాణం కోసం సెక్యూరిటీ డిపాజిట్ కింద ఇస్తే.. దాన్ని విరాళంగా లెక్కల్లో రాసుకునేంత అజ్ఞానంలో అకౌంట్స్ విభాగం ఉందా? లేక ఉద్దేశపూర్వకంగానే దాతలను వేధిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సాక్షాత్తూ ఈవో ఇచ్చిన లిఖితపూర్వక ఆదేశాలనే లెక్కచేయని స్థాయికి శ్రీశైలంలో సిబ్బంది ఎదిగిపోయారంటే.. అక్కడ పరిపాలన ఎంత గాడి తప్పిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పాలనా యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదనడానికి ఇదే సజీవ సాక్ష్యం. అభివృద్ధిలో భాగస్వాములయ్యే దాతల పట్ల ఇలాంటి నిరంకుశ వైఖరి అవలంబిస్తే.. రేపు భవిష్యత్తులో దేవస్థానానికి విరాళాలు ఇచ్చేందుకు ఎవరైనా ముందుకు వస్తారా? అన్న కనీస ఇంగితం అధికారులకు లోపించింది.

ఈ దారుణమైన జాప్యంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ మంత్రి తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. దాతకు జరిగిన ఈ అవమానం శ్రీశైలం దేవస్థానం ప్రతిష్టను మసకబారుస్తోంది. దాతల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్న బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, తక్షణమే రూ. 10 లక్షల రీఫండ్‌ను విడుదల చేయాలని భక్తులు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో దేవాదాయ శాఖపై భక్తుల ఆగ్రహం కట్టలు తెంచుకోవడం ఖాయం!

### యూకేలో చదువు-ప్రపంచాన్ని చేరుకునే

# తెలివైన నిర్ణయం

నేటి ప్రపంచంలో డిగ్రీ మాత్రమే కాదు, అంతర్జాతీయ గుర్తింపు, ప్రాక్టికల్ నైపుణ్యాలు మరియు గ్లోబల్ కెరీర్ అవకాశాలు కూడా ఎంతో కీలకంగా మారాయి. ఈ అవసరాలను తీర్చగలిగే దేశాల్లో లిలియునైటెడ్ కింగ్‌డమ్ (ఖఖ)లిలి అగ్రస్థానంలో నిలుస్తోంది. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు, అత్యాధునిక బోధనా విధానాలు మరియు ఉద్యోగావకాశాలకు అనుగుణమైన కోర్సులతో యూకే ప్రతి సంవత్సరం వేలాది మంది భారతీయ విద్యార్థులను ఆకర్షిస్తోంది.

**ఎందుకు యూకేనే ఎంచుకోవాలి?**

యూకేలోని విశ్వవిద్యాలయాలు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే బోధించవు. విద్యార్థులలో విశ్లేషణాత్మక ఆలోచన, నాయకత్వ లక్షణాలు, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందిస్తాయి. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను పరిశ్రమల అవసరాలకు అనుసం ధానం చేసే విధంగా కోర్సులు రూపొందించ బడటం యూకే విద్యా వ్యవస్థ ప్రత్యేకత.

యూకేలో చదవడం ద్వారా విద్యార్థులు ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వచ్చిన విద్యార్థులతో కలిసి చదివే అవకాశం పొందుతారు. ఇది వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని మరియు అంతర్జా తీయ దృక్పథాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

**యూకేలో చదవడం వల్ల ముఖ్యమైన ప్రయోజనాలు**

- ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డిగ్రీలు
- ఒక సంవత్సరం మాస్టర్స్, మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ వంటి తక్కువ వ్యవధి కోర్సులు
- చదువుతో పాటు పార్ట్-టైమ్ ఉద్యోగ అవకాశాలు
- చదువు పూర్తైన తర్వాత +త్ఝుఎబ్ఘ్వ =శీబ్వ ద్వారా ఉద్యోగ అన్వేషణ అవకాశం
- అత్యాధునిక ల్యాబ్స్, పరిశోధన సదుపాయాలు మరియు పరిశ్రమలతో అనుసంధానమైన బోధన
- ప్రపంచవ్యాప్తంగా కెరీర్ అవకాశాలకు బలమైన పునాది

### విదేశీ విద్యలో సరైన మార్గదర్శకులు EXXEELLA E ducational Group

విదేశీ విద్య ప్రయాణం సరైన ప్రణాళికతో ప్రారంభమవుతుంది. సరైన యూనివర్సిటీ, సరైన కోర్సు, సరైన డాక్యుమెంటేషన్ మరియు వీసా ప్రక్రియలో నిపుణుల సహాయం ఎంతో అవసరం.

ఈ ప్రయాణంలో EXXEELLA Educational Group విద్యార్థులకు నమ్మకమైన భాగస్వామిగా నిలుస్తోంది. విద్యార్థుల అర్హతలు, ఆసక్తులు, కెరీర్ లక్ష్యాలు మరియు బడ్జెట్‌ను విశ్లేషించి వారికి సరిపోయే యూనివర్సిటీలు మరియు కోర్సులను సూచిస్తుంది.

అడ్మిషన్ నుంచి వీసా వరకు ప్రతి దశలో ప్రొఫెషనల్ గైడెన్స్ అందిస్తూ, డాక్యుమెంటేషన్, ూూ, స్కాలర్‌షిప్ మార్గదర్శకత్వం, వీసా ఫైలింగ్ మరియు ప్రీ-డిపార్చర్ సపోర్ట్ వంటి సేవలతో విద్యార్థుల కలలను నిజం చేస్తోంది.

**మీ కలలకు ఇప్పుడు రెక్కలు ఇవ్వండి**

యూకేలో బ్యాచిలర్స్, మాస్టర్స్ లేదా ఇతర ఉన్నత విద్యను అభ్యసించాలని భావిస్తున్నారా? సరైన మార్గదర్శకత్వం మరియు సమయానికి తీసుకునే నిర్ణయం మీ భవిష్యత్తును మార్చగలదు. ఈరోజే మీ UK Study Journey" ప్రారంభించండి.

EXXEELLA Educational Group
మీ కలలకు ప్రపంచ స్థాయి అవకాశాల వంతెన

**Study in the UK. Build a Global Future. Achieve Success with EXXEELLA.**



**Akhila Gaddameedi**
Senior Adviser
Exxeella Education Group
9854422244
akhila@exxeella.com

# తెలంగాణ ఒలింపిక్ భవన్‌ను ప్రారంభించిన పీటీ ఉష

### క్రీడాకారుల అభివృద్ధే లక్ష్యంగా క్రీడా వ్యవస్థ రూపుదిద్దుకోవాలి



**హైదరాబాద్, జూలై 9**

భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష గురువారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియం ప్రాంగణంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ భవనం తెలంగాణ క్రీడారంగ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు ఏ.పీ. జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలాదేవి, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీటీ ఉష మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. ఒలింపిక్ భవన్ కేవలం పరిపాలనా కార్యాలయంగా మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఒలింపిక్ ఉద్యమాన్ని బలోపేతం చేసే కేంద్రంగా, భవిష్యత్ ఛాంపియన్లకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడా పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పాక్షికత అత్యంత ముఖ్యమని ఆమె అన్నారు. క్రీడాకారుల సంక్షేమమే ప్రతి సంస్థకు ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు. యువ క్రీడాకారులు క్రమశిక్షణ, అంకిత భావం, కఠోర శ్రమతో తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి విజేత ప్రయాణం ఒక కలతోనే ప్రారంభమవుతుందని, ఆ కలను నిజం చేసేలా అత్యుత్తమ శిక్షణ, మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహాన్ని అందించడం ప్రతి క్రీడా సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మిల్ఖా సింగ్, పీటీ ఉష వంటి దిగ్గజ క్రీడాకారుల విజయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలో గడిపే సమ యం కంటే క్రీడా మైదానాల్లో ఎక్కువ సమయం గడపాలని యువతకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశానికి కీర్తి తీసుకురావాలని యువతకు పిలుపునిచ్చారు.



# రాజ్యసభలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా వద్ధి రాజు రవిచంద్ర నియామకం

**హైదరాబాద్, జూలై 9**

రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, ఫ్లోర్ లీడర్‌గా రాజ్యసభ సభ్యుడు వద్ధి రాజు రవిచంద్రను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే . చంద్ర శేఖర్ రావు గురువారం నియమించారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతలు నిర్వహించిన కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా బాధ్యతలు నిర్వహించిన వద్దిరాజు రవిచంద్ర ఇకపై రాజ్యసభలో బీఆర్ఎస్ పక్షాన పార్టీ కార్యకలాపాలకు నాయకత్వం వహించనున్నారు. ఆయనను వరుసగా రెండోసారి రాజ్యసభకు పంపిన పార్టీ అధిష్ఠానం, పార్టీ పట్ల ఆయన చేసిన సేవలు, ముఖ్యంగా బీసీ వర్గాల సమస్యలపై ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యునిగా ప్రస్తుతం 2030 ఏప్రిల్ వరకు పదవీకాలం కలిగి ఉన్నారు. ఆయన ప్రస్తుతం పార్లమెంటు పెట్రోలియం, సహజ వాయువు స్థాయీ సంఘం సభ్యుడిగా, అలాగే బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల సంప్రదింపుల కమిటీ సభ్యుడిగానూ కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే . టీ . రామ రావు కు వద్దిరాజు రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల సమస్యలను పార్లమెంటులో బలంగా వినిపిస్తూ, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి: కవిత



**కొత్తగూడెం, జూలై 9**

సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సింగరేణి కార్మికుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలోని పీవీకే–5 భూగర్భ గనిని గురువారం సందర్శించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. సింగరేణి కార్మికుల కోసం ప్రత్యేక వైద్య బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం ఆమోదించేలా కృషి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఆమె కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కూడా అందడం లేదని ఆరోపించిన కవిత, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం హెచ్ఎంఎస్ (హింద్ మజ్దూర్ సభ) పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసిన ఆమె, తన రాజకీయ కార్యకలాపాలకు మీడియా ప్రచారం లభించకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తాను మళ్లీ బీఆర్ఎస్‌లో చేరతాననే ప్రచారా న్ని ఖండిస్తూ, "నేను బతికు న్నంత కాలం బీఆర్ఎస్‌లోకి తిరిగి వెళ్లను" అని స్పష్టం చేశారు. తన పార్టీ పేరు "తెలంగాణ రక్షణ సేన"లిలిను రద్దు చేయించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని కూడా ఆమె ఆరోపించారు. ఎన్నికల సంఘం సూచించిన పేర్లలో ఇదొకటేనని, తాము స్వయంగా ఎంచుకున్న పేరు కాదని పేర్కొన్నారు. పార్టీ పేరు కంటే ప్రజల ఆదరణ, ఆశీర్వాదాలే ముఖ్యమని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసిన కవిత, ఆ పార్టీ బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.1,400 కోట్ల నిధులు క్విడ్ ప్రో కో (పరస్పర ప్రయోజనాల) ఒప్పందాల ద్వారానే సమకూరాయని ఆరోపించారు. అలాగే, కేటీఆర్ ఇటీవల రూ.188 కోట్లకు ఒక ఆంగ్ల దినపత్రికను కొనుగోలు చేశారని కూడా ఆమె ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలను ఆమె సమర్పించలేదు.



# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గంగపుత్ర నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**హైదరాబాద్, జూలై 9**

తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న గంగపుత్ర నాయకులను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని తెలంగాణ గంగపుత్ర సంఘం (టీజీఎస్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. రాజేష్ ఖన్నా గంగపుత్ర గురువారం తెలంగాణ ఉద్యమ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను హైదరాబాద్‌లోని తెలంగాణ అమరజ్యోతి ప్రాంగణంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో వరంగల్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్, విద్యావేత్త డోలి సత్యనారాయణతో పాటు పలువురు గంగపుత్ర నాయకులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని గౌరవిస్తూ వారికి నామినేటెడ్ పదవులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఇతర గంగపుత్ర ఉద్యమ నాయకులకు కూడా వారి సేవలకు తగిన గుర్తింపుగా వివిధ నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అనాథ చిన్నారులకు అండగా దాతలు

### టిబిఈఎస్ఎస్ ఆధ్వర్యంలో రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేత

**ఆత్మకూర్(ఎస్), జులై 9**

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఇద్దరు చిన్నారులకు మానవత్వం చేయూతనిచ్చింది. వారి దుస్థితి గురించి సోషల్ మీడియాలో వచ్చిన విజ్ఞప్తికి స్పందించిన తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ (టిబిఈఎస్ఎస్) జిల్లా శాఖ, దాతల సహకారంతో రూ.1,00,116 విరాళాలు సేకరించి చిన్నారుల భవిష్యత్తుకు అండగా నిలిచింది. మండల పరిధిలోని కొత్తతండ గ్రామపంచాయతీకి చెందిన బాణోతు రమేష్ రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందగా, ఇటీవల ఆయన భార్య మాధవి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో వారి కుమారులు బాణోతు అభిరాం, అక్షయ్ అనాథలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సోషల్ మీడియా ద్వారా చిన్నారులకు సహాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ జిల్లా శాఖ దాతలకు పిలుపునివ్వగా, సంఘం నాయకులు, సేవాభావం కలిగిన పలువురు దాతలు ఉదారంగా విరాళాలు అందజేశారు. సేకరించిన రూ.1,00,116 మొత్తాన్ని గురువారం టిబిఈఎస్ఎస్ జిల్లా గౌరవ సలహాదారు, తహసీల్దార్ ఆర్. అమీన్ సింగ్, జిల్లా అధ్యక్షుడు, మండల విద్యాధికారి పి. పాతులోతు ధారాసింగ్ రాథోడ్‌లు చిన్నారులు, వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందజేశారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టకాలంలో చిన్నారులకు అండగా నిలిచిన ప్రతి దాతకు సంఘం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో సేవాభావం, మానవత్వం ఇంకా సజీవంగా ఉన్నాయని ఈ సహాయం మరోసారి నిరూపించిందన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వెన్నెల పాండు నాయక్, బిచ్చు నాయక్, టిబిఈఎస్ఎస్ కోశాధికారి హుస్సేన్ నాయక్, ప్రధానోపాధ్యాయులు గోపగాని సుధాకర్, పాతులోతు రమేష్, పతేపురం లింగయ్య, గుగులోత్ తావుర్య నాయక్, దారావత్ రవీందర్ నాయక్, రవీందర్, రమేష్ నాయక్, రవి నాయక్, నర్సింహ నాయక్, రామోజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి



### జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్

**చిలుకూరు, జూలై 9**

గొర్రెలు, మేకల పెంపకం దారుల హక్కుల సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని గొర్రెలు--మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. సంఘం 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న లిలి"అమరవీరుల యాది--స్ఫూర్తి యాత్ర"లిలిలో భాగంగా గురువారం జనగామ జిల్లా కడివెండి గ్రామంలోని తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్మారక స్థూపం నుంచి ప్రారంభమైన యాత్ర సూర్యాపేట జిల్లా మాధవరం, ఆకు పాముల గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా వీరబోయిన వెంకయ్య, లిక్కి నాగేశ్వరరావు కుటుంబాలను యాత్ర బృందం పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించింది. అనంతరం జరిగిన సభలో ఉడుత రవీందర్ మాట్లాడుతూ, జీఎంపీఎస్ ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఉద్యమంలో అమరులైన నాయకుల కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా 40 చోట్ల కలిసి వారి త్యాగాలను స్మరించుకుంటున్నామని తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకం దారుల హక్కుల కోసం సంఘం మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాడిందని, ఆ పోరాట ఫలితంగానే జీఓ 55, జీఓ 91, జీఓ 16 వంటి కీలక ఉత్తర్వులు సాధించగలిగామని పేర్కొన్నారు. సంఘం పోరాటాల ఫలితంగా చనిపోయిన గొర్రెల కాపర్లకు బీమా, వ్యాక్సినేషన్, గొర్రెల పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని ఆయన తెలిపారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా గొర్రెల కాపర్లకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. గొర్రెల కాపర్లు దొంగల దాడులకు గురై ప్రాణాలు కోల్పోతూ, ఆర్థికంగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక తరహాలో గొర్రెల కాపర్ల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, 50 సంవత్సరాలు పూర్తయిన గొర్రెలు--మేకల పెంపకం దారులకు నెలకు రూ.7 వేల పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా మరో దశ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. యాత్ర సందర్భంగా ఆయా గ్రామాల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు చల్ల మల్లయ్య, జిలెల్ల పెంటయ్య, మట్టిపల్లి సైదులు, జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, జిల్లా నాయకులు వజ్జా వినయ్, వజ్జా సాయి, ఆరే రామకృష్ణారెడ్డి, లిక్కి పుల్లమ్మ, వీరబోయిన సైదులు, జాన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీడీఎల్ సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన శైలేష్ వాగర్వాల్

**హైదరాబాద్, జూలై 9**



భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) నూతన ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా శైలేష్ వాగర్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సర్వీస్ (ఐఓఎఫ్ఎస్)కు చెందిన అధికారి అయిన శైలేష్ వాగర్వాల్‌కు రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో దాదాపు 30 సంవత్సరాల అనుభవం ఉంది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ ఎంబీఎం ఇంజినీరింగ్ కళాశాల నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీఈ పూర్తి చేసిన ఆయన, యునైటెడ్ కింగ్‌డమ్‌లోని క్రాన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఎక్స్‌ప్లోసివ్ ఆర్డినెన్స్ ఇంజినీరింగ్‌లో ఎంఎస్సీ పట్టా పొందారు. తన సేవా కాలంలో దమ్‌డమ్, ఇటార్సీ, ఖమారియా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలతో పాటు మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్‌లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాల తయారీ, వ్యూహాత్మక ప్రణాళిక, నాణ్యత నియంత్రణ, కొనుగోళ్లు, ప్రాజెక్టు నిర్వహణ, పరిశోధన--అభివృద్ధి, ఎగుమతులు, వ్యాపారాభివృద్ధి, మానవ వనరుల నిర్వహణ వంటి విభాగాల్లో విశేష నైపుణ్యం సంపాదించారు. బీడీఎల్ సీఎండీగా బాధ్యతలు చేపట్టే ముందు మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన జబల్‌పూర్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఖమారియాలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా సేవలందించారు.




## పాత అలైన్‌మెంట్ ప్రకారమే బైపాస్ రోడ్డు నిర్మించాలి: మెరుగు చందర్ యాదవ్

పెద్దపల్లి,( జూలై 9)

పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని పాత అలైన్‌మెంట్ ప్రకారమే చేపట్టాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మెరుగు చందర్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దబొంకూర్ – పెద్దకల్వల శివారులో జరుగుతున్న భూ నిర్వాసితుల నిరసన శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధ్యలో అలైన్‌మెంట్ మార్చడం సామాన్య రైతుల పొట్ట కొట్టడమేనని, ఇది పూర్తిగా కుట్రపూరితమైన చర్య అని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని, త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఇక్కడికి రానున్నారని తెలిపారు. తాము ప్రాణాలైనా ఇస్తాం కానీ భూములు వదులుకోమని నిర్వాసిత రైతులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మెరుగు సతీష్ గౌడ్, కుమ్మరి పరమేష్, గంగారామ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

హైదరాబాద్, జూలై 9

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు నమోదైన పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టు గురువారం షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు పలు కీలక నిబంధనలు విధించింది. కేసు దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సాక్షులను ప్రభావితం చేయరాదని హైకోర్టు స్పష్టం చేసింది. బెయిల్ షరతులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో బండి భగీరథ్‌ను గత మే నెలలో పోలీసులు అరెస్టు చేయగా, అప్పటి నుంచి ఆయన రిమాండ్‌లో ఉన్నారు. ఇటీవల బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసి, గురువారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రాణం ఉన్నంత వరకూ బీఆర్‌ఎస్‌లో చేరను

**రూ.1,400 కోట్లపై కవిత సంచలన ఆరోపణలు**

కొత్తగూడెం, జూలై 9

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాజీ పార్టీ బీఆర్‌ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తాను ప్రాణం ఉన్నంత వరకూ మళ్లీ బీఆర్‌ఎస్‌లో చేరబోనని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆమె, బీఆర్‌ఎస్ ఖాతాలో ఉన్నట్లు పేర్కొన్న రూ. 1,400 కోట్ల నిధులపై కూడా సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న రూ. 1,400 కోట్లు తెలంగాణ ప్రజల సొమ్ము కాదని, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టర్ల నుంచి క్విడ్ ప్రో కో (ప్రయోజనాల మార్పిడి) రూపంలో వచ్చిన నిధులేనని ఆమె ఆరోపించారు. ఆ డబ్బును తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, రాష్ట్ర సాధన కోసం కష్టపడ్డ వారికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై అవసరమైతే బహిరంగ చర్చకు కూడా సిద్ధమని కవిత ప్రకటించారు. బీఆర్‌ఎస్‌లోకి తిరిగి వెళ్లే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించిన కవిత, తన రాజకీయ ప్రయాణం తెలంగాణ రక్షణ సేన ద్వారానే కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఉద్యమకారుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. కవిత చేసిన ఆరోపణలపై బీఆర్‌ఎస్ నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

## మోతే, చిలుకూరు మండలాలకు నూతన ఎస్సైలు బాధ్యతలు స్వీకరించిన లచ్చిరెడ్డి, మోహన్‌బాబు

సూర్యాపేట, జూలై 9

సూర్యాపేట జిల్లా మోతే, చిలుకూరు పోలీస్ స్టేషన్లకు నూతన ఎస్సైలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మోతే పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బి. లచ్చిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై టి. అజయ్ కుమార్ సూర్యాపేట టౌన్‌కు బదిలీ కాగా, నల్గొండ టౌన్‌లో విధులు నిర్వహిస్తున్న లచ్చిరెడ్డి బదిలీపై మోతేకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా చిలుకూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బండి మోహన్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం ప్రజల కు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పోలీసు శాఖకు సహ కరించి శాంతియుత వాతావరణం నెల కొల్పేందుకు తోడ్పడాలని కోరారు. ఈ సంద ర్భంగా ఇరు పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఎస్సైలకు శుభాకాంక్షలు తెలియజేశారు.






# ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు

**గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై దృష్టి**

**మూడేళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచన**

సూర్యాపేట, జూలై 9

గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (ఊణా)లో భాగంగా రవి మహల్‌లో జిల్లాకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలోని సహజ వనరులు, స్థానిక ఆదాయ అవకాశాలను గుర్తించి ఆదాయ వనరులను పెంచుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడే గ్రామాభివృద్ధి వేగవంతమవు తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ సభల్లో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్యంగా గుర్తించి పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. రాబోయే మూడు సంవత్సరాలకు సంబంధించిన గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళికను తప్పనిసరిగా రూపొందించాలని, అందులో వివిధ శాఖ లకు సంబంధించిన ఏడు ప్రధాన అంశా లపై సమగ్ర సమాచారాన్ని పొందుప రచాల ని సూచిం చారు. ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ తెలిపారు. తడి, పొడి, ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించేలా ప్రజల్లో అవగా హన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందు కు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణపై నిరంతర పర్యవే క్షణ ఉండాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూ హిక ఇంకుడు గుంటలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జీ రామ్ జీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలని, గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా ఉపాధి హామీ పనులను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈఓ శిరీష, డీఆర్డీఓ సన్యాసయ్య, డీపీఓ యాదగిరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వివరాలు పక్కాగా నమోదు చేయాలి

**సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, జూలై 9

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని 40వ వార్డులో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్, సర్వే నిర్వహణ తీరును తనిఖీ చేసి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. వార్డులోని పలువురు నివాసాలను సందర్శించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఒక ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన, ఎన్యుమరేషన్ ఫారాన్ని స్వయంగా అందజేసి సర్వేలో అడిగే ప్రతి ప్రశ్నకు ప్రజలు సరైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర కుటుంబ సర్వే అత్యంత కీలకమైన కార్యక్రమమని, ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఏ ఒక్క ఇల్లు కూడా సర్వేకు దూరం కాకుండా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించాలని, డేటా ఎంట్రీలో తప్పులు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవరావు, డిప్యూటీ తహసీల్దార్ లాలు, బీఎల్వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వర్షాభావంతో ఖరీఫ్ సాగుకు బ్రేక్.. 16 జిల్లాల్లో ఆందోళన

హైదరాబాద్, జూలై 9

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో 16 జిల్లాల్లో వ్యవసాయ పనులు మందగించాయని వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడించింది. దీంతో రైతులు వరి నాట్లు, ఇతర పంటల సాగు ప్రారంభించేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 65 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు కేవలం 4.22 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగినట్లు అధికారులు తెలిపారు. వర్షాల కొరత కారణంగా నర్సరీలు సిద్ధమైనా, అనేక ప్రాంతాల్లో రైతులు నాట్లు వేయలేకపోతున్నారు. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షపాతం లోటు తీవ్రంగా ఉండటంతో సాగునీటి వనరులపై ఒత్తిడి పెరిగింది. చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండకపోవడం, భూగర్భ జలాలు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలా ఉండగా, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించింది. జిల్లా స్థాయిలో వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, పంటల నమూనాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. రానున్న రోజుల్లో విస్తృతంగా వర్షాలు కురిస్తే ఖరీఫ్ సాగు వేగం పుంజుకునే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే వర్షాల ఆలస్యం కొనసాగితే పంటల విస్తీర్ణం, దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


# వర్షాభావంతో ఖరీఫ్ సాగుకు బ్రేక్.. 16 జిల్లాల్లో ఆందోళన

హైదరాబాద్, జూలై 9

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో 16 జిల్లాల్లో వ్యవసాయ పనులు మందగించాయని వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడించింది. దీంతో రైతులు వరి నాట్లు, ఇతర పంటల సాగు ప్రారంభించేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 65 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు కేవలం 4.22 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగినట్లు అధికారులు తెలిపారు. వర్షాల కొరత కారణంగా నర్సరీలు సిద్ధమైనా, అనేక ప్రాంతాల్లో రైతులు నాట్లు వేయలేకపోతున్నారు. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షపాతం లోటు తీవ్రంగా ఉండటంతో సాగునీటి వనరులపై ఒత్తిడి పెరిగింది. చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండకపోవడం, భూగర్భ జలాలు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలా ఉండగా, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించింది. జిల్లా స్థాయిలో వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, పంటల నమూనాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. రానున్న రోజుల్లో విస్తృతంగా వర్షాలు కురిస్తే ఖరీఫ్ సాగు వేగం పుంజుకునే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే వర్షాల ఆలస్యం కొనసాగితే పంటల విస్తీర్ణం, దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


# టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా చౌహాన్ ఈశ్వర్

**ఏకగ్రీవ ఎన్నికకు కృతజ్ఞతలు**

**రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి అభినందనలు**

**జర్నలిస్టుల విశ్వాసానికి ధన్యవాదాలు**

సంగారెడ్డి ప్రతినిధి, జూలై 09 :

టీయూడబ్ల్యూజే (ఐజేయు)సంగారెడ్డి జిల్లా స్మాల్, మీడియం న్యూస్ పేపర్స్ విభాగం జనరల్ సెక్రటరీగా చౌహాన్ ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా జర్నలిస్టు మిత్రులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తానని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని స్పష్టం చేశారు. చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమిష్టిగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా నిలిచేలా కార్యాచరణ రూపొందిస్తామని, వృత్తి గౌరవం, సంక్షేమం, హక్కుల సాధన కోసం అన్ని స్థాయిల్లో సమన్వయంతో ముందుకు సాగుతామని వెల్లడించారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. చౌహాన్ ఈశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక పట్ల జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో సంఘం మరింత చైతన్యవంతంగా పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# గాజులరామారంలో క్షేత్రస్థాయి పర్యటన

**హైదరాబాద్, జులై 9**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఒక రోజు--ఒక వార్డు' కార్యక్రమంలో భాగంగా కమిషనర్ గురువారం కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం వార్డును సందర్శించారు. ఆయనతో పాటు జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. పర్యటన సందర్భంగా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, స్థానిక ప్రజలతో అధికారులు సమావేశమయ్యారు. వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకుని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన పౌర సమస్యలపై విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు.



వార్డులో సిమెంట్ కాంక్రీట్ రహదారుల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, ఫంక్షన్ హాల్ నిర్మాణం, పార్కుల అభివృద్ధి, చెట్ల కొమ్మల కత్తిరింపు, చెరువుల పరిసరాల పరిరక్షణ వంటి అంశాలపై చర్చించారు. అలాగే రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. పారిశుద్ధ్య సేవలను మరింత బలోపేతం చేయడం, నిర్మాణ వ్యర్థాలను తొలగించడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణ కోసం పొగమందు పిచికారీ చేపట్టడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆస్తి పన్ను వసూళ్లు, తాగునీటి సరఫరా, పెండింగ్‌లో ఉన్న భూగర్భ మురుగునీటి కాలువల పనులు, వీధికుక్కల నియంత్రణతో పాటు ప్రజా వినియోగానికి సంబంధించిన ఇతర సమస్యలను కూడా సమీక్షించారు. ప్రతి అంశంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజలు లేవనెత్తిన సమస్యల పరిష్కారంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.



## సీతక్కకు చంద్రబాబు శుభాకాంక్షలు

**అమరావతి/హైదరాబాద్, జులై 9**

తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా ఇద్దరూ శుభాకాంక్షల సందేశాలను పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సందేశంలో సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవలందించాలని కోరుకున్నారు. ఆమె ప్రజాసేవా దృక్పథాన్ని అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## పటాన్చెరు మార్కెట్‌కు మెరుగులు

**పటాన్చెరు, జులై 9**

పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ యార్డును తెలంగాణలోనే అత్యాధునిక, ఆదర్శవంతమైన నంబర్-1 మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రైతులు, వ్యాపారులు, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. గురువారం మార్కెట్ యార్డులో జరుగుతున్న పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్ణీత గడువులోగా పనులను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో 12 సంవత్సరాల క్రితం ఈ మార్కెట్ యార్డు ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు.



## మల్లమ్మకుంటకు రైతుల సహకారం కోరిన కలెక్టర్

**గద్వాల, జులై 9**

మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణలో రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వడ్డేపల్లి మండలం తనగల గ్రామ రైతులతో సమావేశమై రిజర్వాయర్ నిర్మాణం, భూసేకరణ ప్రక్రియపై చర్చించారు. సాగునీటి ప్రాజెక్టులు రైతుల శ్రేయస్సు, వ్యవసాయాభివృద్ధి కోసం చేపడుతున్నవేనని ఆయన పేర్కొన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించడంతో పాటు రిజర్వాయర్‌లో చేపల వేట హక్కులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

## మూసీ పనులపై సీఎస్ సమీక్ష

**హైదరాబాద్, జులై 9**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం మూసీ నదీ తీర అభివృద్ధి ప్రాజెక్టు తొలి దశ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉస్మాన్‌సాగర్, నర్సింగి మురుగునీటి శుద్ధి కేంద్రం, గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర నదీ పునరుజ్జీవన, పట్టణాభివృద్ధి కార్యక్రమంలో ఈ ప్రాంతాలు కీలకమని అధికారులు వివరించారు. పర్యటన సందర్భంగా మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, సంయుక్త మేనేజింగ్ డైరెక్టర్,



హైదరాబాద్ మహానగర తాగునీరు--మురుగునీటి సరఫరా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సంజయ్ జాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు అమలు వేగం, వివిధ శాఖల మధ్య సమన్వయం, పనుల నాణ్యతపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

## భద్రాద్రి జోనల్ డ్యూటీ మీట్ ముగింపు

**వరంగల్, జులై 9**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూరు పోలీస్ శిక్షణ కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహించిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ గురువారం విజయవంతంగా ముగిసింది. జోనల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికా రులు వివిధ విభాగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. డ్యూటీ మీట్‌లో కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, వేలిముద్రల సేకరణ, ప్యాకింగ్, బాంబు నిర్వీర్యం, డాగ్ స్క్వాడ్, వృత్తిపరమైన ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పోలీస్ అధికారులు తమ వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పతకాలు ప్రదానం చేశారు. మొత్తం 13



స్వర్ణ పతకాలతో కలిపి 28 పతకాలు సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ అగ్రస్థానంలో నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12, మహబూబాబాద్ జిల్లా 13, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ 9 పతకాలు సాధించాయి. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన అధికారులు త్వరలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అర్హత సాధించాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## ఓటరు జాబితా సవరణపై సమీక్ష

**నాగర్‌కర్నూల్, జులై 9**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తిమ్మాజీపేట, తాడూర్ మండలాల బూత్ లెవల్ ఏజెంట్లతో బీఆర్ఎస్ నాయకుడు మర్రి జనార్దన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన సవరణ ప్రక్రియ పురోగతిపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలను త్వరగా పూర్తి చేసి, బూత్ లెవల్ అధికారుల ద్వారా డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని బీఎల్ఏలకు సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు



తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి దశలో ఖచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మరో ఏడు రోజుల తర్వాత మళ్లీ సమీక్ష సమావేశం నిర్వహిస్తానని మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు.

## 'పోలీస్ అక్క' కార్యక్రమం ప్రారంభం

**మెదక్, జులై 9**

మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు మెదక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థినులకు భద్రతపై అవగాహన కల్పిస్తూ పోలీసు శాఖ చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినికి పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో అప్రమత్తత ఎంతో అవసరమని, ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్



లావాదేవీల విషయంలో విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం ఎవరికీ ఇవ్వవద్దని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అత్యవసర సేవల గురించి విద్యార్థినులకు వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని, చట్టం ప్రతి మహిళకు అండగా ఉంటుందని తెలిపారు.

## దిల్‌సుఖ్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, జులై 9**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్ సేవా రహదారిపై గురువారం భారీ స్థాయిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం



చేపట్టారు. సాయిబాబా ఆలయం నుంచి మేఘా థియేటర్, వెంకటాద్రి థియేటర్ వరకు ఉన్న మార్గంలో కమిషనర్ స్వయంగా పర్యవేక్షిస్తూ అధికారులతో కలిసి చర్యలను పరిశీలించారు. ప్రజా రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలు, దుకాణాల విస్తరణలు, ఇతర అడ్డంకులను తొలగించారు. ఆక్రమణల కారణంగా పాదచారులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సేవా రహదారిపై పాదచారులు సురక్షితంగా నడిచేందుకు, వాహనాల రాకపోకలు అంతరాయం లేకుండా సాగేందుకు ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రజా స్థలాలను ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు

**ములుగు, జులై 9**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జన్మదినం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని కోరుతూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు. మంత్రి కూడా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్, డీఎస్పీ రవీందర్, సీఐలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఆత్మీయ వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. మంత్రి సీతక్క ప్రజాసేవలో అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు అధికారులు అభినందించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమం, తాగునీటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.



## ప్రతి భూమికి భూధార్ నంబర్

**హైదరాబాద్, జులై 9**

రాష్ట్రంలోని ప్రతి భూమికి ప్రత్యేకమైన భూధార్ గుర్తింపు సంఖ్య కేటాయించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించనుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూముల రీ సర్వే, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, సర్వేయర్ల శిక్షణ, సాంకేతిక ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సమావేశంలో పాల్గొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి భూముల రీ సర్వే చేపట్టనున్నట్లు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి భూమి సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించి, ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయిస్తామని వెల్లడించారు. దీంతో భూ రికార్డుల్లో పారదర్శకతతో పాటు వివాదాల పరిష్కారం కూడా సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

## ఓటరు సవరణపై పర్యవేక్షణ

**మహబూబాబాద్, జులై 9**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని శనిగపురం 9వ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ ప్రక్రియను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు గురువారం పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులతో మాట్లాడి కార్యక్రమం పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయడంతో పాటు మార్పులు, చేర్పులు, తొలగింపులను చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించాలని, ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు.



# బాలయ్య చిత్రంలో కాజల్ పాత్రపై ఆసక్తి..

హైదరాబాద్, జులై 9

**టాలీవుడ్ స్టార్ కథానాయిక కాజల్ అగర్వాల్ రెండో ఇన్నింగ్స్‌లోనూ వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. మహిళా ప్రాధాన్య చిత్రాలతో పాటు స్టార్ హీరోల సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తూ బిజీగా ఉన్న ఆమె, ఇప్పుడు మరోసారి నందమూరి బాలకృష్ణతో జతకట్టనుంది. ఇప్పటికే 'భగవంత్ కేసరి' చిత్రంలో బాలయ్య సరసన నటించిన కాజల్, ఇప్పుడు ఆయన 111వ చిత్రంగా తెరకెక్కుతున్న 'ఎన్‌బీకే 111'లో కీలక పాత్ర పోషిస్తోంది.**

ఇటీవల చిత్ర బృందం విడుదల చేసిన కాజల్ తొలి ప్రచార చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇదే సమయంలో సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్రపై పలు ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ముంబై నేర పరిశోధన విభాగం అధికారిణిగా కాజల్ కనిపించనున్నట్లు, కథలో కీలక మలుపులు తిప్పే బాధ్యత ఆమె పాత్రదేనని ప్రచారం జరుగుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కాజల్ అగర్వాల్ తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ చిత్రంలో తన పాత్ర సరదాగా ఉండదని, పూర్తిగా గంభీర స్వభావంతో సాగుతుందని వెల్లడించింది. దీంతో ఇప్పటివరకు వినిపిస్తున్న ప్రచారానికి మరింత బలం చేకూరింది. గ్లామర్, ప్రేమకథా పాత్రలతో గుర్తింపు పొందిన కాజల్ ఈసారి పూర్తిగా భిన్నమైన, భావోద్వేగాలతో కూడిన పాత్రలో కనిపించనున్నట్లు సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కాజల్ వ్యాఖ్యలతో సామాజిక మాధ్యమాల్లో మరో చర్చ మొదలైంది. సినిమాలో బాలకృష్ణ, కాజల్ పాత్రల మధ్య బలమైన సంఘర్షణ ఉండే అవకాశముందని అభిమానులు భావిస్తున్నారు. ఒకవేళ ఆమె నిజంగానే నేర పరిశోధన విభాగం అధికారిణి పాత్రలో కనిపిస్తే, బాలయ్యతో ఆమె మధ్య వచ్చే సన్నివేశాలు చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అంచనా వేస్తున్నారు. అయితే కాజల్ పాత్రకు సంబంధించి చిత్ర బృందం ఇప్పటివరకు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించలేదు. దీంతో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందనే విషయంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న 'ఎన్‌బీకే 111' మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతుండగా, ఇందులో బాలకృష్ణను మరో శక్తివంతమైన పాత్రలో చూపించనున్నట్లు సమాచారం.




# 'మైసా'లో అండర్‌వాటర్ యాక్షన్ పూర్తి చేసిన రష్మిక

## చివరి దశలో షూటింగ్

హైదరాబాద్, జులై 9, 2026

నేషనల్ క్రష్ రష్మిక మందన్న వరుస పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'మైసా' నుంచి వచ్చిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. నూతన దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం చివరి దశ చిత్రీకరణలో ఉంది. విభిన్న కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో రష్మిక ఇప్పటివరకు చేయని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. ఆమె కెరీర్‌లోనే అత్యంత సవాలుతో కూడిన పాత్రల్లో ఇదొకటిగా నిలవనుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. తాజాగా చిత్ర బృందం కీలక అప్‌డేట్‌ను వెల్లడించింది. సినిమాలో అత్యంత ముఖ్యమైన అండర్‌వాటర్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణను రష్మిక విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది. ఈ సన్నివేశం కోసం ఆమె ప్రత్యేక శిక్షణ తీసుకుని షూటింగ్‌లో పాల్గొన్నారని సమాచారం. నీటిలో చిత్రీకరించిన ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని యూనిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఆరో షెడ్యూల్‌లో చిత్రీకరణ కొనసాగుతుండగా, ఈ షెడ్యూల్‌తో షూటింగ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. మిగిలిన సన్నివేశాలను పూర్తి చేసిన అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనున్నట్లు సమాచారం. షూటింగ్ పూర్తయిన వెంటనే విడుదల తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న లిలి'మైసా'లిలిను తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.

# సబ్‌స్క్రిప్షన్‌పై అపోహలు వద్దు



## పాయల్ రాజ్‌పుత్ స్పష్టీకరణ

హైదరాబాద్, జులై 9

సినీ నటి పాయల్ రాజ్‌పుత్ తన సామాజిక మాధ్యమ సబ్‌స్క్రిప్షన్ వేదికపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు తెరదించింది. ఇటీవల ప్రముఖులు అభిమానులతో మరింత చేరువ కావడానికి ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్ వేదికలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో, తాను ప్రారంభించిన వేదిక గురించి వస్తున్న అపోహలపై ఆమె స్పందించింది. తన సబ్‌స్క్రిప్షన్ వేదికలో ఎలాంటి విషయాలు పంచుకోబోతున్నానని చాలా మంది సందేశాలు పంపుతున్నారని, అందుకే అందరికీ ఒకేసారి స్పష్టత ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు పాయల్ వెల్లడించింది. కేవలం అసభ్యకరమైన లేదా అతిగా గ్లామర్‌కు సంబంధించిన చిత్రాలు, వీడియోలు ఉంటాయనే ఉద్దేశంతో ఎవరూ తన వేదికలో చేరవద్దని ఆమె స్పష్టం చేసింది. అలాంటి కంటెంట్‌ను తాను ఎప్పటికీ అందించబోనని తేల్చి చెప్పింది. ఈ వేదికను ఒక నటిగా కాకుండా, తన నిజ జీవితాన్ని అభిమానులతో పంచుకునేందుకే ప్రారంభించినట్లు పాయల్ వివరించింది. షూటింగ్‌ల వెనుక జరిగే విషయాలు, రోజువారీ జీవితం, తన ఆలోచనలు, అనుభవాలు, సహజమైన క్షణాలను అభిమానులకు చేరవేయడమే ఈ వేదిక లక్ష్యమని పేర్కొంది. తన వ్యక్తిత్వాన్ని గౌరవిస్తూ, వ్యక్తిగత హద్దులను అర్థం చేసుకునే అభిమానులకే ఈ వేదిక ఉద్దేశించినదని పాయల్ తెలిపింది.




**నందమూరి బాలకృష్ణ మరోసారి తన నిరాడంబర స్వభావాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం చీదీఖ111 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న బాలయ్య, అదే స్టూడియోలో చిత్రీకరణ జరుగుతున్న సాయి దుర్గా తేజ్ నటిస్తున్న సంబరాల ఏటి గట్టు' సినిమా సెట్స్‌ను ఆకస్మికంగా సందర్శించి చిత్ర యూనిట్‌ను ఆనందపరిచారు. హైదరాబాద్‌లోని ఓ స్టూడియోలో చీదీఖ111 షూటింగ్ జరుగుతుండగా, పక్కనే దర్శకుడు రోహిత్ కేపీ తెరకెక్కిస్తున్న 'సంబరాల ఏటి గట్టు' చిత్రీకరణ కూడా కొనసాగుతోంది.**

# సాయి దుర్గా తేజ్ సెట్స్‌లో బాలయ్య సందడి

## చిత్ర బృందానికి సర్‌ప్రైజ్ విజిట్

హైదరాబాద్, జులై 9, 2026

ఈ విషయం తెలుసుకున్న బాలకృష్ణ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఆ సెట్స్‌కు వెళ్లి హీరో సాయి దుర్గా తేజ్‌తో పాటు చిత్ర బృందాన్ని ఆప్యాయంగా పలకరించారు. సాయి దుర్గా తేజ్, దర్శకుడు రోహిత్ కేపీ, నిర్మాతలు, సాంకేతిక నిపుణులతో కొంతసేపు ముచ్చటించిన బాలయ్య సినిమా కథ, నిర్మాణ విలువలు, చిత్రీకరణ గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చిత్ర బృందం వివరించిన కథ, సినిమా విజన్, భారీ స్థాయిలో రూపొందుతున్న సన్నివేశాలను మెచ్చుకున్నట్లు సమాచారం. మంచి కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని బాలకృష్ణ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. చిత్ర బృందం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందిస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. బాలయ్య ఆకస్మిక సందర్శనతో చిత్ర యూనిట్ సభ్యుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. సీనియర్ స్టార్ హీరో స్వయంగా సెట్స్‌కు వచ్చి అభినందించడం తమకు మరింత బాధ్యతను పెంచిందని యూనిట్ సభ్యులు ఆనందం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, బాలకృష్ణ నటిస్తున్న చీదీఖ111 చిత్రం భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. మరోవైపు సాయి దుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటి గట్టు' కూడా విభిన్న కథాంశంతో రూపొందుతున్న చిత్రంగా ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది.

# మిస్టికల్ థ్రిల్లర్ 'అగాధ' రిలీజ్ డేట్ ఖరారు..




హైదరాబాద్, జులై 9

టాలీవుడ్ ప్రముఖ సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ చిత్రం 'అగాధ' విడుదల తేదీని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించిన ఈ సినిమా ఎం.ఎస్. రాజు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలుస్తోంది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, జోవిక విజయ్‌కుమార్, ఉల్కా గుప్తా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. తాజాగా విడుదల చేసిన పవర్‌ఫుల్ పోస్టర్‌తో పాటు, ఈ చిత్రాన్ని ఆగస్టు 14న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు.





# శ్రేయస్‌కు అండ

టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వరుస పరాజయాలతో విమర్శలు ఎదుర్కొంటున్న వేళ అతడి సోదరి శ్రేష్ఠ అయ్యర్ అండ గా నిలిచింది. ఐర్లాండ్ పర్యటనతో తొలిసారి భారత జట్టు పగ్గాలు చేపట్టిన శ్రేయస్‌పై వస్తున్న విమర్శ లకు ఆమె ఘాటుగా స్పందిం చింది. క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు కూడా తమ కెరీర్‌లో ఎన్నో ఓటములు చవిచూశారని గుర్తు చేస్తూ, ప్రతి పరాజయానికీ శ్రేయస్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరైన విధానం కాదని పేర్కొంది. ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన శ్రేష్ఠ అయ్యర్.. సచిన్, కోహ్లీ, రోహిత్ వంటి దిగ్గజాలు కూడా తమ ప్రయాణంలో ఎన్నో ఎదురు దెబ్బలు ఎదుర్కొన్నారని, అయి నప్పటికీ వారు తిరిగి నిలబడి విజయాలు సాధించారని చెప్పి ంది. అలాంటప్పుడు శ్రేయస్‌ను మాత్రమే పదేపదే విమర్శించడం సరికాదని, అలా చేస్తే సమస్య అతడిలో కాకుండా విమర్శించే వారి ఆలోచ నలోనే ఉండొచ్చని వ్యాఖ్యానించింది. శ్రేయస్‌ను దిగ్గజాలతో పోల్చవద్ద ంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో స్పందించి నప్పటికీ, తన సోదరుడిపై తనకు పూర్తి విశ్వాసం ఉ ందని శ్రేష్ఠ స్పష్టం చేసింది. శ్రేయస్‌లో అపారమైన ప్రతిభ ఉందని, సరైన సమయం వచ్చినప్పుడు భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ కెప్టెన్లలో ఒకడిగా నిలుస్తాడని తాను బలంగా నమ్ముతున్నానని తెలిపింది. మరోవైపు వరుస వైఫల్యాలు ఎదురైనా శ్రేయస్ అయ్యర్‌పై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు జట్టు యాజమాన్యం పూర్తి విశ్వాసం ఉంచినట్లు సమాచారం. 2028 టీ20 ప్రపంచకప్‌ను లక్ష్యంగా పెట్టుకుని యువ జట్టును తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా శ్రేయస్‌కు మరిన్ని అవకాశాలు ఇవ్వాలని యాజమాన్యం భావిస్తున్నట్లు క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి.



# భారత్‌కు డబ్ల్యూటీసీలో ఐదో స్థానం

**58.33 శాతం పాయింట్లతో బంగ్లాదేశ్ నాలుగో స్థానాన్ని దక్కించుకోగా, భారత్ 48.15 శాతం పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటివరకు తొమ్మిది టెస్టులు ఆడిన భారత జట్టు నాలుగు విజయాలు, నాలుగు పరాజయాలు, ఒక డ్రాతో మొత్తం 52 పాయింట్లు సాధించింది.**

వెస్టిండీస్--శ్రీలంక టెస్టు సిరీస్ ముగిసిన అనంతరం 2025--27 ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తాజా పాయింట్ల పట్టిక విడుదలైంది. ఈ పట్టికలో 87.50 శాతం పాయింట్లతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, దక్షిణాఫ్రికా రెండో, న్యూజిలాండ్ మూడో స్థానాల్లో నిలిచాయి. 58.33 శాతం పాయింట్లతో బంగ్లాదేశ్ నాలుగో స్థానాన్ని దక్కించుకోగా, భారత్ 48.15 శాతం పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటివరకు తొమ్మిది టెస్టులు ఆడిన భారత జట్టు నాలుగు విజయాలు, నాలుగు పరాజయాలు, ఒక డ్రాతో మొత్తం 52 పాయింట్లు సాధించింది. తాజా పట్టికలో శ్రీలంక ఆరో స్థానంలో ఉండగా, ఇంగ్లాండ్ ఏడో, వెస్టిండీస్ ఎనిమిదో, పాకిస్థాన్ తొమ్మిదో స్థానాల్లో ఉన్నాయి. ఓవర్‌రేట్ నిబంధనల ఉల్లంఘన కారణంగా ఇంగ్లాండ్, పాకిస్థాన్ జట్లకు పాయింట్ల కోత విధించబడింది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్ మిగిలిన టెస్టు సిరీస్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. రాబోయే మ్యాచ్‌ల ఫలితాలే భారత జట్టు ఫైనల్ అవకాశాలను నిర్ణయించనున్నాయి.

**ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత జట్టు వరుస పరాజయాలు ఎదుర్కొంటుండటంతో జట్టు ఎంపిక, ఆటగాళ్ల ప్రదర్శనపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఆటతీరుపై భారత మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తిలక్ స్థానంలో సంజూ శాంసన్‌కు అవకాశం కల్పించాలని ఆయన సూచించారు.**

# తిలక్‌పై శ్రీకాంత్ అసంతృప్తి..



తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన శ్రీకాంత్, తిలక్ వర్మ ప్రస్తుతం పూర్తిగా అయోమయంలో కనిపిస్తున్నాడని అన్నారు. వైస్ కెప్టెన్‌గా నియమించిన ఆటగాడిని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. తన స్థానంలో అయితే సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంటానని పేర్కొన్నారు. తిలక్‌కు షార్ట్ పిచ్ బంతులు బలహీనత అని తెలిసినా, అతడిని రక్షించేందుకు అక్షర్ పటేల్‌ను ముందుగా బ్యాటింగ్‌కు పంపడం సరైన నిర్ణయం కాదని శ్రీకాంత్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి నిర్ణయాల ద్వారా జట్టు యాజమాన్యం తప్పుడు సంకేతాలు పంపుతోందని ఆయన విమర్శించారు. వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తిలక్ వర్మ 19, 55, 13, 24 నాటౌట్, 3 పరుగులు మాత్రమే నమోదు చేశాడు. ఐర్లాండ్‌పై చేసిన అర్ధశతకం మినహా మిగిలిన మ్యాచ్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు.

ఇక ఇంగ్లండ్ పర్యటనలో భారత బ్యాటింగ్ విభాగం వరుసగా విఫలమవుతుండటంతో జట్టు ఎంపిక, నాయకత్వ నిర్ణయాలపై మాజీ క్రికెటర్లు, అభిమానుల నుంచి విమర్శలు పెరుగుతున్నాయి. మిగిలిన మ్యాచ్‌ల్లో టీమ్ మేనేజ్‌మెంట్ ఎలాంటి మార్పులు చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# మెస్సీ, రొనాల్డోలు వయసును జయిస్తున్నా



ఆధునిక ఫుట్‌బాల్‌లో లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డోలు వయసును సవాలు చేస్తూ ఇప్పటికీ అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నారు. 39 ఏళ్ల వయసులోనూ మెస్సీ అర్జెంటీనా జట్టుకు కీలక ఆటగాడిగా కొనసాగుతుండగా, 41 ఏళ్ల రొనాల్డో కూడా పోర్చుగల్ తరఫున తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నాడు. అయితే వీరిద్దరూ మినహాయింపులుగా నిలుస్తుండగా, చాలా మంది అథ్లెట్లు 40 ఏళ్లకు చేరుకునేలోపే ఎందుకు రిటైర్మెంట్ ప్రకటిస్తారనే చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. దీనికి ప్రధాన కారణం మానవ శరీరంలో సహజంగా జరిగే వృద్ధాప్య ప్రక్రియేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం శరీరంలో వృద్ధాప్య ప్రభావం ఒక్కసారిగా 40 ఏళ్ల తర్వాత ప్రారంభం కాదు. దాదాపు 35 ఏళ్ల వయసు నుంచే కండరాల క్షీణత, బలం తగ్గడం, శక్తి తగ్గడం, వశ్యత తగ్గడం వంటి మార్పులు మొదలవుతాయి. 30 ఏళ్ల తర్వాత ప్రతి ఏడాది కండరాల సామర్థ్యం కొద్దికొద్దిగా తగ్గుతుండటంతో ఎంత ఫిట్‌గా ఉండే క్రీడాకారులైనా ఈ జీవశాస్త్ర మార్పులను పూర్తిగా అధిగమించడం సాధ్యం కాదని వైద్యులు పేర్కొంటున్నారు.

ప్రొఫెషనల్ క్రీడాకారులు ప్రతి రోజు తీవ్రమైన శిక్షణతో పాటు అత్యున్నత స్థాయి పోటీల్లో పాల్గొంటారు. అయితే వయసు పెరిగే కొద్దీ శరీరం కోలుకునే వేగం తగ్గిపోతుంది. కఠినమైన శిక్షణ లేదా మ్యాచ్ అనంతరం కండరాలు తిరిగి సాధారణ స్థితికి రావడానికి ఎక్కువ సమయం పడుతుంది.

# సాయి కిషోర్‌కు కౌంటీ క్రికెట్‌లో మరో అవకాశం



భారత ఎడమచేతి స్పిన్నర్, గుజరాత్ టైటాన్స్ ఆటగాడు సాయి కిషోర్‌కు ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్‌లో మరో అవకాశం లభించింది. 2026 కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో మిగిలిన ఆరు మ్యాచ్‌ల కోసం గ్లోస్టర్‌షైర్ కౌంటీ క్లబ్‌తో అతడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ విషయాన్ని క్లబ్ అధికారికంగా ప్రకటించింది. 29 ఏళ్ల సాయి కిషోర్ గ్లోస్టర్‌షైర్ తరఫున వోర్సెస్టర్‌షైర్, డర్హామ్, డెర్బీషైర్, లాంకషైర్, మిడిల్‌సెక్స్, కెంట్ జట్లతో జరిగే మ్యాచ్‌ల్లో బరిలోకి దిగనున్నాడు. ప్రస్తుతం గ్లోస్టర్‌షైర్ ఎనిమిది మ్యాచ్‌ల్లో ఒక్క విజయం మాత్రమే నమోదు చేసి పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది. సాయి రాకతో జట్టు స్పిన్ విభాగం మరింత బలపడుతుందని యాజమాన్యం భావిస్తోంది. గత ఏడాది సర్రే తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడిన సాయి కిషోర్ రెండు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టి ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా డర్హామ్‌పై రెండో ఇన్నింగ్స్‌లో 72 పరుగులకే ఐదు వికెట్లు తీసి తన ప్రతిభను నిరూపించాడు. ఆ ప్రదర్శనే అతడికి మరోసారి కౌంటీ క్రికెట్‌లో అవకాశం తీసుకొచ్చింది. ఈ అవకాశంపై స్పందించిన సాయి కిషోర్.. ఇంగ్లండ్ పరిస్థితుల్లో తన నైపుణ్యాలను మరోసారి పరీక్షించుకోవాలని చాలా కాలంగా కోరుకుంటున్నానని తెలిపాడు. యాజమా న్యంతో చర్చించిన తర్వాత గ్లోస్టర్‌షైర్‌లో చేరడమే సరైన నిర్ణయమని భావించానని, బ్రిస్టల్, చెల్టెన్‌హామ్‌లలో అభిమా నుల ముందుకు రావాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నా డు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో సాయి కిషోర్ అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు.



# బెన్ స్టోక్స్ రిటైర్మెంట్ వీడియోపై ఐసీసీ ఆగ్రహం

## ఈసీబీకి నోటీసు

ఇంగ్లండ్ టెస్టు జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు మ్యాచ్ మధ్యలోనే ప్రకటించాడనే వార్త క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్య ంగా మ్యాచ్ కొనసాగుతున్న సమయంలో ఆయన రిటైర్మెంట్‌కు సంబంధించిన వీడియో బయటకు రావడంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డుకు నోటీసులు జారీ చేసి వివరణ కోరినట్లు సమాచారం.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467